

**కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు, కుంటలు నీళ్లతో**

## నిండుగా ఉండేవి

**ఎంపీ రవిచంద్ర**

- రేవంత్ పాలనలో కరెంట్,సాగు,తాగునీళ్లు లేక ప్రజలు,రైతులు అల్లాడుతున్నరు: ఎంపీ రవిచంద్ర
- ఎండిన పంటలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం అందించాలి: ఎంపీ రవిచంద్ర
- కష్టకాలంలో కేకే పార్టీని వీడివెళ్లడం విచారకరం: ఎంపీ రవిచంద్ర
- గత ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లా గొప్పగా అభివృద్ధి చెందింది: ఎంపీ రవిచంద్ర

4



ప్రజాజ్యోతి
ఖమ్మం
సోమవారం 1-4-2024 పేజీలు : 6

# వసతులు లేని వసతి గృహాలు

- ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు
- దయనీయంగా మారిన సాంఘిక సంక్షేమ విద్యార్థుల వసతి గృహాలు - శిథిలావస్థకు చేరిన భవనాలు







ఎర్రిపాలెం, మార్చి 31, ప్రజాజ్యోతి:
గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు చదువుకోడానికి సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఎంతో అనుకూలంగా ఉంటాయి. ప్రస్తుతం వసతి గృహాల్లో వసతులు కొరవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఎర్రుపాలెం, మీనవోలు, రామన్నపాలెం బనిగండ్లపాడు వసతి గృహాల్లో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 200 పైగా విద్యార్థులు ఉన్నారు. మీనవోలు బాలికల వసతి గృహంలో 52 మంది విద్యార్థునులు ఉన్నారు. రామన్నపాలెం, బనిగండ్లపాడు, ఎర్రుపాలెం బాలుర వసతి గృహాలు. మీనవోలు, రామన్నపాలెం, బనిగండ్లపాడు వసతి గృహాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో పెచ్చులు ఎక్కడ ఎప్పుడు ఊడి పడతాయో తెలియక విద్యార్థులు అవస్థలు పడుతూ భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బికుబిక్కుమంటూ నిద్రిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం నిమ్మకు నిరీతినట్లు వ్యవహరించిందని ఆరోపణలు వచ్చాయి. గత ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గ్రహాలపై కన్నెత్తి కూడా చూడలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా వసతి గృహాలలో విద్యార్థులు నరకాతన పడుతున్నట్లు పలువురు స్థానికులు తెలియజేశారు.

మిగతా 2లో...

## ఖమ్మంలో కమలం వికసించడం ఖాయం

**బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్**




**ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజాజ్యోతి** భారతీయ జనతా పార్టీ ఖమ్మంలో విజయకేతనం ఎగరవేసి చరిత్ర సృష్టించబోతోందని ఆదివారం పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్యనాయకుల మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వక్తలు ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి గెలిచే 400 లకు పైగా స్థానాల్లో ఖమ్మం కూడా ఉండేందుకు ప్రతి కార్యకర్తా శక్తివంచన లేకుండా కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. :ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ. దేశంలో మూడోసారి కూడా మోడీ సర్కారేనని. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు విశదీకరించేందుకు కృషి చేయాలని ఆయన నాయకులకు, కార్యకర్తల కు సూచించారు. " ఈ ఎన్నికల్లో మోడీ ఖమ్మంలో... పోటీ చేస్తున్నారన్న భావనతో పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో దేశంలో బీజేపీ 370, ఎన్డీఏ కూటమి 400 పైగా స్థానాల్లో గెలుస్తాయని

మిగతా 4లో...

# "నామా" కే వాస్తే...

**- పాలేరు జలాశయాన్ని సందర్శించిన బిఆరెస్ నేతలు...**

**- మాప్రభుత్వంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు.. ఎంపీ నామా**

**- ముగ్గురు మంత్రులున్నా రైతులను పట్టించుకోవట్లేదంటూ ఎద్దేవా...**





**పాలేరు, 31 మార్చి (ప్రజాజ్యోతి)**
రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల ఎకరాలు పంట నీటి ఎద్దడి తో ఎండి పోయిందని, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, ప్రభుత్వం ప్రతి ఎకరాకు 30వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు బిఆరెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ, బిఆరెస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు తో కలిసి పాలేరు జలాశయాన్ని సందర్శించారు... సరైన ప్రణాళికలు లేకనే రాష్ట్రంలో, జిల్లాలో ఇలాంటి పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు.. పదేళ్ళ టిఆరెస్ (బిఆరెస్) ప్రభుత్వంలో ఎన్నడూ పాలేరు జలాశయానికి ఈ దుస్థితి రాలేదని తెలిపారు నామా.. ఎప్పుడూ నిండుకుండలా కళ కళలాడే పాలేరు ఎడారిగా మారటానికి నేటి ప్రభుత్వమే కారణమన్నారు.. సాగు నీరు దేవుడెరుగు, త్రాగునీరు ఇచ్చే అవకాశం కూడా జిల్లాలో లేదన్నారు... రైతులకు, తెలంగాణ ప్రజలకిచ్చిన వాగ్దానాల సంగతి దేవుడెరుగు కాని, కనీసం మంచినీళ్ళిచ్చే ఏర్పాటైనా చేయాలని కోరారు... ప్రజలకు కష్టాలలో తాము అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చినా తప్పకుండా న్యాయ పోరాటం చేస్తామన్నారు... ప్రభుత్వం, ముగ్గురు మంత్రులు ఇక్కడే ఉన్నరని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు...వెంటనే సాగర్ జలాలతో పాలేరు జలాశయాన్ని నింపి జిల్లాకు త్రాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు...అనంతరం నేలకొండపల్లి మండల కేంద్రం లోని నీరు లేక ఎండి పోయిన పలు పొలాలను పరిశీలించింది బిఆరెస్ బృందం... రైతులతో మాట్లాడి, వారి బాధలను తెలుసుకునేందుకు ముఖాముఖి నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మధన్ లాల్ తో లాటు పలువురు బిఆరెస్ మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు...

**హడావుడి ప్రయోజనమేంటి...**
గత కొంత కాలంగా స్తబ్దత గా ఉన్న బిఆరెస్ చేసిన హడావుడితో ప్రయోజనం ఎంతో అర్ధంకావట్లేదంటూ పలువురు రైతులు పెదవి విరిచారు... బిఆరెస్ నిర్వహించిన పోలాల పరిశీలన అంతా సుడిగాలి పర్యటనలా మారింది.. దీంతో రైతులతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.. గతంలో ఎన్నడూ రైతుల ప్రయోజనాలను పట్టించుకోని నేతలు, ఈ రోజు న్యాయం చేయాలని కోరుతున్నారని ఆక్షేపించారు.. బిఆరెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత కూడా కొంత కాలంగా మీమాంస లో ఉన్న నామా పార్టీ మారే అవకాశం ఉన్నదని వార్తలు షికారు చేశాయి.. ఇంతలో పలువురు నేతలను వెంటబెట్టుకుని పొలంబాట పట్టి, మేమంతా కలిసే ఉన్నామనే భావనను కల్పించారు నామా... అయితే గతంలో జరిగిన పంట నష్టాలపై బిఆరెస్ ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని రైతులు గుసగుస లాడటం కొసమెరుపు

# వసతులు లేని వసతి గృహాలు

**- ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు**

**- దయనీయంగా మారిన సాంఘిక సంక్షేమ విద్యార్థుల వసతి గృహాలు - శిథిలావస్థకు చేరిన భవనాలు**

**ఎర్రిపాలెం, మార్చి 31, ప్రజాజ్యోతి:**
గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు చదువుకోడానికి సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఎంతో అనుకూలంగా ఉంటాయి. ప్రస్తుతం వసతి గృహాల్లో వసతులు కొరవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఎర్రుపాలెం, మీనవోలు, రామన్నపాలెం బనిగండ్లపాడు వసతి గృహాల్లో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 200 పైగా విద్యార్థులు ఉన్నారు. మీనవోలు బాలికల వసతి గృహంలో 52 మంది విద్యార్థునులు ఉన్నారు. రామన్నపాలెం, బనిగండ్లపాడు, ఎర్రుపాలెం బాలుర వసతి గృహాలు. మీనవోలు, రామన్నపాలెం, బనిగండ్లపాడు వసతి గృహాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో పెచ్చులు ఎక్కడ ఎప్పుడు ఊడి పడతాయో తెలియక విద్యార్థులు అవస్థలు పడుతూ భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బికుబిక్కుమంటూ నిద్రిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం నిమ్మకు నిరీతినట్లు వ్యవహరించిందని ఆరోపణలు వచ్చాయి. గత ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గ్రహాలపై కన్నెత్తి కూడా చూడలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా వసతి గృహాలలో విద్యార్థులు నరకాతన పడుతున్నట్లు పలువురు స్థానికులు తెలియజేశారు. భవనాలు శిథిలాస్తులు ఉండడంతో వర్షం వచ్చినప్పుడు నీళ్లు భవనం



లోపలికి వచ్చి విద్యార్థులు పడుకునే పరిస్థితి లేదు. శిథిలావస్థలో ఉన్న వస్తువు గ్రహాలు చూసి విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి నుంచి పాఠశాలకు పంపుతున్నారు మరికొందరు చదువులు దూరం అయ్యే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారుడు ప్రత్యేక శ్రద్ధ చూపి వచ్చే విద్యా సంవత్సరానికి అయినా ఈ భవన స్థానంలో కొత్త భవన నిర్మాణాలు చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ దళిత విద్యార్థుల పట్ల గత ప్రభుత్వాలు చేసిన మొండివైఖరిని ఖండిస్తూ. గత ప్రభుత్వాల వల్ల సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ చూపి విద్యార్థులకు కనీస వసతులు చేకూర్చాలని ఉన్నతాధికారులను కోరుకుంటున్నాను.

## పాయపూరు పెద్ద చెరువు ఆక్రమణలపై అధికారుల సర్వే

**"ప్రజా జ్యోతి ఎఫెక్ట్"**



కల్లూరు మార్చి 31(ప్రజా జ్యోతి): కల్లూరు మండలంలోని పాయపూర్ పెద్ద చెరువులో 51.7 ఎకరాల ముంపు భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి,పాస్ పుస్తకాల తీసుకొని ధరణిలో నమోదు అయిన విషయాన్ని 'ప్రజా జ్యోతి' పత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ పాయపూర్ పెద్ద చెరువు ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించడంతో అధికారులు హుటాహుటిన శనివారం సాయంత్రం పాయపుర్ పెద్ద చెరువు ముంపు భూములకు సంబంధించి సర్వే చేపట్టారు. జల వనరుల శాఖ డిఈ రత్నాకర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్టాలిన్,సర్వేయర్ అశోక్, తోపాటు సిబ్బంది సర్వే నిర్వహించి చెరువు హద్దులు నిర్ణయించారు.మళ్లీ మరొకసారి జాయింట్ సర్వే నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రాథమిక సర్వే కు సంబంధించి వివరాలను జిల్లా కలెక్టర్ కు పంపనున్నారు.అక్రమ పాస్ పుస్తకాలు పొంది ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధుతో పాటు,వివిధ బ్యాంకుల్లో వ్యవసాయరుణాలు పొందిన విషయంపై జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది.

## మాకూ బాధగానే ఉంది...

**రైతుల అవస్థలకు కారణం బిఆరెస్సే...**

**వర్షాకాలమూ నీళ్ళియ్యకుండా, ఎన్నికల వేళ ముసలి కన్నీరెందుకు..**

**పిసిసి సభ్యులు రాయల..**

**పాలేరు, 31 మార్చి(ప్రజాజ్యోతి)**



ఎన్నికల వేళ ముసలి కన్నీరు కార్చి లబ్దిపొందాలనే బిఆరెస్ రైతుల అవస్థలంటూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని, 5యేళ్ళు ఎంపీ గా ఉండి ఏనాడైనా కర్షకుల బాధలను, ఇబ్బందులను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ... నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పాల్గొన్నారు... బిఆరెస్ ఖమ్మం ఎంపి, లోక్ సభాపక్షనేత నామా, ఆ పార్టీ ప్రతినిధి బృందం తో నిర్వహించిన పొలంబాటపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు... ఖమ్మం జిల్లాలో రైతుల స్థితిగతులపై ఏనాడైనా నామా నాగేశ్వరరావు అప్పటి ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్ళారా అని ప్రశ్నించారు... వానాకాలం లోనే పంటలకు నీళ్ళియ్యని బిఆరెస్, ఇప్పుడు రైతుల పై వల్లమాలిన ప్రేమ చూపిస్తుందన్నారు... దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనటం వలననే ఈ ఇబ్బందులు కలిగాయని, దానికి మేమూ బాధపడ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు... అయినా జిల్లా మంత్రులు ప్రత్యేక సమీక్షలు నిర్వహించి జిల్లా త్రాగునీటి అవసరాలను తీర్చేందుకై రేపు సాగర్ జలాలు విడుదల చేస్తున్నా, కేవలం రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశ్యం తోనే పర్యటనలు చేస్తున్నారన్నారు.. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, రైతులకు మేలు చేసినది ఎవరో వారికి తెలుసునని అన్నారు.. స్వతహాగా చక్కెర పరిశ్రమ నిర్వహిస్తున్న నామా నాగేశ్వరరావు కాని, మీ ప్రభుత్వం కాని ఎన్నడైనా ఈ ప్రాంత రైతుల వద్దకు వచ్చారా అని ఎద్దేవా చేశారు.. 5 యేళ్ళు ఎంపి గా నిన్ను లోక్సభకు పంపిస్తే జిల్లా కు ఒరిగిందేమిటో చెప్పాలన్నారు.. గతంలో రైతులు వివిధ పరిస్థితులలో నష్టపోయినా ఎన్నడైనా నష్ఠపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు రాయల... తప్పుడు ఆరోపణలు చేసే ముందు మీకు మీరు ప్రశ్నించుకోవాలన్నారు... ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేశ్, వెన్నపూసల సీతారాములు తొ పాటు ఎంపీటీసిలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అసత్యం పై సత్యం, చీకటి పై వెలుగు విజయమే ఈస్టర్

పాస్టర్ రెవరెండ్ ఎస్ జార్జి



**తిరుమలాయపాలెం, మార్చి 31, ప్రజాజ్యోతి :** అసత్యం పై సత్యం, చీకటిపై వెలుగు విజయమే ఈస్టర్ అని సి ఎస్ ఐ పాస్టర్ రెవరెండ్ ఎస్ జార్జి అన్నారు ఆదివారం తెల్లవారుజామున తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు, మాధురిపురం, బీరోలు, కాకరవాయి, ఏలువారి గూడెం, గోపాలపురం, మేడిదపల్లి, పలు గ్రామాల్లో, సిఎస్ఐ, ఆర్ సి ఎం, మేడగది, బేతేలు ప్రార్థన మందిరాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సి ఎస్ ఐ పరిశుద్ధ సిలువ దేవాలయంలో రెవరెండ్ జార్జి మాట్లాడుతూ యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప విముక్తులను చేయడం కోసం గుడ్ ఫ్రైడే రోజున మరణించి మూడవ రోజైన ఆదివారం రోజున మరణాన్ని గెలిచి తిరిగి లేచిన రోజే ఈస్టర్ పర్వదినం అని మానవాళి కోసం తన ప్రాణం పెట్టి సమాధి గెలిచి తిరిగి లేచిన ఏకైక దేవుడు యేసుక్రీస్తు ప్రభువు మాత్రమేనని హింస, ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి, ప్రేమ, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించడానికే సమాధి నుండి సజీవుడై తిరిగి లేచిన క్రీస్తును ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ప్రేమ, క్షమ, సమానత్వం అనే క్రీస్తు బోధలను అనుసరించాలని, యేసుక్రీస్తు బోధనలు ద్వేషాలు, విద్వేషాలు లేని ప్రేమ, శాంతి, సమానత్వం గల సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ సెక్రెటరీ పదముత్తం కిరణ్ కుమార్, ట్రెజరర్ కొప్పుల రాజేష్, జమ్మి జైపాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కోట దాస్, ఉబ్బన సుందర్, చిన్ని, ఉండేటి ధర్మరాజు, ఆనందరావు, పూజ సురేష్, వెంకటరత్నం, రాజేంద్రప్రసాద్, పెరుమళ్లపల్లి సునీల్, జగదీష్, ఏగూరి దాస్, ప్రమోద్, తూమాటి అజరయ్య, పదముత్తం సామెల్, నూకతోట్టి సాల్మన్, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోండి : కళాశాల ప్రిన్సిపాల్ డా? ఎస్. రాజేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజా జ్యోతి. ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు-6, అసోసియేట్ ప్రొఫెసర్లు - 13, అసిస్టెంట్ ప్రొఫెసర్లు- 6, సీనియర్ రెసిడెంట్ -18 లు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక చేయబడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఏప్రిల్ 3 న ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 10.00 గంటల నుండి వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్ సైట్ **www.gmck-hammam.gov**, జిల్లా వెబ్ సైట్ **https: khammam.telangana.gov.in** నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ స్వీకరిస్తారని ఆయన అన్నారు. దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఆశయ సాధనలో ఆదర్శమూర్తి దొండేటి అనసూయమ్మ

# ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం

- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు
- తుది శ్వాస వరకు కమ్యూనిస్టు భావజాలంతో ఉన్న దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ దంపతులు
- రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
- ప్రజా ఉద్యమాలకు ప్రాణం పోసిన దొండేటి అనసూయమ్మ - యుటిఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు జియావుద్దీన్
- దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ దంపతుల బాటలోనే నేటి యువత నడవాలి - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



**తిరుమలాయపాలెం, మార్చి, 31, ప్రజా జ్యోతి :** తను జీవించి ఉన్నంతకాలం కమ్యూనిస్టుగా ఉండి, తన భర్త ఆశయాల కోసం పనిచేసి, కమ్యూనిస్టు ఉద్యమానికి అన్ని రకాలుగా సహకరించిన దొండేటి అనసూయమ్మ ఆశయాలు ముందుకు తీసుకుపోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర పిలుపునిచ్చారు. స్థానిక పిండిపోల్లు దుండేటి అనసూయమ్మ సంస్మరణ సభ సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దొండేటి అనసూయమ్మ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తూ మతోన్మాద పార్టీలను ఓడించడమే లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని దానికి అందరం ఐక్యంగా ఉండాలని ఆయన గుర్తు చేశారు. ఈరోజు మతోన్మాద రాజకీయాలు మనకు తెలియకుండానే మనుషుల మధ్య చిచ్చు పెడుతున్నాయని, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నరని వీటిని మనం కనిపెట్టి ఆ మార్గంలో పయనించకుండా కమ్యూనిస్టు మార్గం వైపు నడిచి మతోన్మాద శక్తులను తరిమి కొట్టాలని అదే దొండేటి అనసూయమ్మ కు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా గిడ్డంగుల శాఖ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరావు మాట్లాడుతూ జీవించి ఉన్నంతకాలం కమ్యూనిస్టు విలువలతో అనసూయమ్మ ఉన్నారని, అట్లాంటి విలువలతో అందరూ ఉండాలని , సమాజం మార్పుకు అందరూ కృషి చేయాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు ఎస్ డి జియావుద్దీన్ మాట్లాడుతూ దొండేటి అనసూయమ్మ ఇంటికి వచ్చిన ప్రతి కార్యకర్తను తల్లిలా చూసుకునేదని, ఆపద సమయంలో పార్టీకి చందాలు ఇచ్చి ఆదుకునేదని , నిజమైన కమ్యూనిస్టు భర్త అడుగుజాడల్లో నడిచి కమ్యూనిస్టు ఆశయాలతో ఆమె జీవించారని ఆయన అన్నారు. దొండేటి అనసూయమ్మ గారిని కోల్పోవడం సిపిఎం పార్టీకి తీరని నష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ తమ కుటుంబాన్ని సమాజాన్ని రెండు కళ్లలాగా చూశారని, ఒక పక్కన విద్యార్థులకు పాఠాలను బోధిస్తూ, మరొక పక్కన సమాజాన్ని రక్షించేందుకు విద్యార్థి, యువజన నాయకులను తయారు చేశారని, అలా తయారైన నాయకులు చాలామంది ఈరోజు నాయకులుగా కార్యకర్తలుగా కమ్యూనిస్టు పార్టీల్లో ముఖ్యంగా సిపిఎం లో పనిచేస్తున్నారని వారు అన్నారు. నిజంగా దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ కు నివాళి అర్పించడం అంటే వారు చూపించిన బాటలోనే నడవమని యువతని అడగటమేనని అందుకే సమాజాన్ని సక్రమమైన మార్గంలో పెట్టేందుకు సమసమాజాన్ని నిర్మించేందుకు వారి ఆశయాలను సాధించేందుకు నేటి యువత ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ పిసిసి సభ్యులు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు ఎస్ డి జియావుద్దీన్, యుటిఎఫ్ మండల కార్యదర్శి సతీష్, దొండేటి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా నాయకులు కొండ బాల కరుణాకర్, సిహెచ్ రాజేశ్వరి, పి కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, న్యాయవాదులు కల్లూరి శరత్, టెంకటి వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకురాలు దొండేటి సుగుణమ్మ, కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం పాలే డివిజన్ నాయకులు పొన్నెగంటి సంగయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు తుళ్లూరి నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, పప్పుల ఉపేందర్, పప్పుల ప్రసాద్, అంగిరేకుల నరసయ్య, వేగినాటి వెంకట్రావు, నాగటి సురేష్, సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు రాయల రాజా, యడ్లపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### బాలాజీ మున్నూరు కాపు సహకార

# ప్రభుత్వ సంఘం బలోపేతానికి కృషి చేస్తా

**నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతనిప్పుల బిక్షపతి సుంకరి రవీందర్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31(ప్రజా జ్యోతి):** శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార ప్రభుత్వ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధానకార్యదర్శులు చింతనిప్పుల బిక్షపతి, సుంకరి రవీందర్ తెలిపారు. ములుగు మండల కేంద్రంలో శ్రీ మున్నూరు కాపు పరపతి సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం తాత్కాలిక అధ్యక్షుడు సత్తు రామ నాథం అధ్యక్షతన ఆదివారం గట్టమ్మ సమీపంలోని బందారి హరినాథం మామిడితోటలో జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చింతనిపుల బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా జయకర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి రవీందర్, కోశాధికారిగా తోట తిరుపతి, సంయుక్తకార్యదర్శిగా గందె శ్రీను, డైరెక్టర్స్ గా అనుముల సురేష్, శీలం వేణు, ఆకుల రాజు, గందె మధు, ఎడ్ల రాజు కుమార్, గంధం విజేందర్ లు నియమితులయ్యారు. ఆడిట్ సభ్యులుగ ఎడ్ల సంపత్ ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సిరికొండ బలరాం బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం సభ్యులు సిరికొండ బలరాం ఎన్నిక కావడం పట్ల కాపు సంఘం హర్షం వ్యక్తంచేసి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో 96 మంది సంఘ సభ్యులు పాల్గొని సంఘ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. నూతన కమిటీ ఎన్నికలకు సహకరించిన సభ్యులందరికీ అధ్యక్షులు చింతనిపుల బిక్షపతి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు, కుంటలు నీళ్లతో నిండుగా ఉండేవి: ఎంపీ రవిచంద్ర

**రేవంత్ పాలనలో కరెంట్,సాగు,తాగునీళ్లు లేక ప్రజలు,రైతులు అల్లాడుతున్నరు: ఎంపీ రవిచంద్ర**

**ఎండిన పంటలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం అందించాలి: ఎంపీ రవిచంద్ర**

**కష్టకాలంలో కేకే పార్టీని వీడివెళ్లడం విచారకరం: ఎంపీ రవిచంద్ర**

**గత ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లా గొప్పగా అభివృద్ధి చెందింది: ఎంపీ రవిచంద్ర**



**ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజాజ్యోతి.**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో చెరువులు, కుంటలు,వాగులు,వంకలు నిండుగా నీళ్లతో కళకళలాడేవని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పాలేరు రిజర్వాయర్ ను తాను 1993నుంచి చూస్తున్నానని,ఇప్పటి మాదిరిగా ఎప్పుడు కూడా ఎండిపోలేదన్నారు.

కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు,కుంటలు మత్తళ్లు దూకేవని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,సండ్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్,మెచ్చా నాగేశ్వరరావు, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,మేయర్ నీరజ,డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,నీళ్లు లేక ఎండిపోతున్న పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లిలో సాగునీళ్లు అందుక ఎండిన పంట పొలాలను చూసి వచ్చామని,రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనకు భిన్నంగా రేవంత్ పరిపాలన కొనసాగుతున్నది,ఆ పదేళ్లు రైతులు,ప్రజలు కరెంట్,సాగు,తాగునీళ్లు పుష్కలంగా అందుబాటులో ఉండి సంతోషిస్తే, ఇప్పుడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు.పంటలు ఎండిపోయి విలపిస్తున్న రైతున్నలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు గౌరవ మర్యాదలు అందుకున్న నాయకులు ఈ కష్టకాలంలో పార్టీని వీడివెళ్లడం సమంజసం కాదన్నారు.బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పార్టీని వీడివెళ్లడం తీవ్ర విచారకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లోకసభ లోపల,బయట అలుపెరగని పోరాటం చేసిన,ప్రజల గొంతుకను వినిపించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును నాయకులు,కార్యకర్తలు కష్టపడి బడుగు బలహీన వర్గాల వారిని ఏకోన్ముఖుల్ని చేసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని వద్దిరాజు ధీమాగా చెప్పారు.

## గుంటి మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి మంత్రి చంద్రశేఖర్



**ఖమ్మం మార్చి 31 ప్రజా జ్యోతి**
చారిత్రక ప్రాశస్త్యం కలిగిన గుంటి మల్లేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ తో కలిసి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు.ఆలయంలో శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వారిని పూలమాలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మారుతినేని ధర్మారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , ఖమ్మం నియోజవర్గ ప్రబారి శ్రీకాంత్ , రాష్ట్ర నాయకులు తక్కలపల్లి నరేందర్, అల్లిక అంజయ్య , నున్న రవి శ్యామ్ రాథోడ్, గంటెల విద్యాసాగర్, చావ కిరణ్, రవీందర్, ఏపూరి నాగేశ్వర్, ససనాల సాయిరాం, కోనేటి శివప్రసాద్ పాల్గొన్నారు.

## యువత ఆర్థిక స్థిరత్వం సాధించాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి**

**మరిపెడ,మార్చి31( ప్రజా జ్యోతి):** నేటి యువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు.మరిపెడ పట్టణంలో షేక్ ఇమ్రాన్,షేక్ సలీంలు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్ జోన్ (ఆల్ వెహికల్ అలైన్మెంట్,వాటర్ వాష్, కార్ డెకార్స్ )ను ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసంఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు.

# ఖమ్మంలో కమలం వికసించడం ఖాయం

## బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజాజ్యోతి**
భారతీయ జనతా పార్టీ ఖమ్మంలో విజయకేతనం ఎగరవేసి చరిత్ర సృష్టించబోతోందని ఆదివారం పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్యనాయకుల మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వక్తలు ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి గెలిచే 400 లకు పైగా స్థానాల్లో ఖమ్మం కూడా ఉండేందుకు ప్రతి కార్యకర్తా శక్తివంచన లేకుండా కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. :ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ. దేశంలో మూడోసారి కూడా మోడీ సర్కారేనని. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు విశదీకరించేందుకు కృషి చేయాలని ఆయన నాయకులకు, కార్యకర్తల కు సూచించారు. “ ఈ ఎన్నికల్లో మోడీ ఖమ్మంలో... పోటీ చేస్తున్నారన్న భావనతో పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో దేశంలో బీజేపీ 370, ఎన్డీఏ కూటమి 400 పైగా స్థానాల్లో గెలుస్తాయని అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా జిల్లాకు ఎన్నో పథకాలు తీసుకుని వస్తానని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తా తానే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అనే విధంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. బూత్ లెవల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. “ఓటర్లు గతంలో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారని, బీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని, కమ్యూనిస్ట్ లకు అవకాశం ఇచ్చారని. ఈ ఒక్క అవకాశం నాకు



ఇస్తారన్న నమ్మకం నాకు ఉందని, వినోద్ రావు అన్నారు.బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చరిత్రలో మొదటి సారి బీజేపీ ఎంపీ సీటు గెలవబోతుందన్నారు. గడిచిన 60 ఏళ్లలో కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీలు జిల్లా ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఈ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మధ్యనో, బీజేపీ, కాంగ్రెస్ మధ్యనో జరగడం లేదని , బీజేపీ పార్టీకి, కుటుంబ పార్టీల మధ్య ఎన్నిక జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీలను, గ్యారెంటీలను అన్నింటినీ విస్మరించిందన్నారు క్లస్టర్ ఇన్చార్జ్ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ పార్టీ విజయమే ధ్యేయంగా అహర్నిశం అవిశ్రాంతంగా కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారీ శ్రీకాంత్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గల్లా సత్యనారాయణ,ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ శ్రీ నంబూరి రామలింగేశ్వర రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ రంగా కిరణ్ మరియు జిల్లా నాయకులు జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.